అభివృద్ధి పనులు పరిశీలన

నెల్లూరు : నగరవనం జిల్లాకు తలమానికంగా నిలుస్తుందని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నగరవనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ 300 ఎకరాల్లో రూ. 4 కోట్ల ఖర్చుతో నగరవాణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నగరవన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుని, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని, మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ నగర వనాన్ని గాలికి వదిలేశారన్నారు. ఆ నాడు వైసిపి శాసనస భ్యుడిగా ఈ నగర వనం కోసం అనేక ప్రయత్నాలు శక్తివంచన లేకుండా చేశానని గుర్తు చేశారు. ఫలితం మాత్రం శూన్యమన్నారు. ఈ మూడు నెలల్లో పనులు చాలా వేగవంతంగా జరిగాయన్నారు. మరో 15 రోజుల్లో పనులు పూర్తిచేస్తామన్నారు. ఈ నగర వనాన్ని ప్రజలకు అంకితం చేస్తామన్నారు.

అడవిలో మూడు ముక్కలాట..!

- జోరుగా సాగుతున్న పేకాట శిబిరాలు
- అధికార పార్టీ నాయకుడే నిర్వాహకుడు
- పోలీసులకు భారీగా ముడుపులు..

ప్రజాశక్తి-కందుకూరు : పోలీసుల సాక్షిగా బడా పేకాట శిబిరాలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలంలో యథేచ్ఛగా పేకాట శిబిరాలు నడుస్తున్నాయి. గుడ్లూరు మండలంలోని అటవి ప్రాంతం ఈ శిబిరాలకు ఆవాసంగా మారింది. పేకాట రాయుళ్ల సంఖ్యను బట్టి రోజుకు మూడు నుంచి నాలుగు చోట్ల ఈ శిబిరాలు సాగుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు ఈ పేకాట శిబిరాలకు అధినేత. ఇప్పటికే పలుమార్లు పార్టీలు మారిన ఆ నాయకుడు ప్రస్తుతం టిడిపిలో ఉన్నాడు. ఎన్నికలకు కొద్దిరోజుల ముందే టిడి తీర్థం పుచ్చుకున్నాడు. పేకాట శిబిరాల నిర్వహణలో ఆ నాయకుడికి రెండు దశాబ్దాల అనుభవం ఉంది. అతనికి నెల్లూరు జిల్లా తో పాటు ప్రకాశం, గుంటూరు జిల్లాల జూదరులతో సంబంధాలు ఉన్నాయి. ఆ నాయకుడి నుంచి ప్రతిరోజు ఫోన్ కాల్ ద్వారా జూదర్లకు సమాచారం అందుతోంది. మరుసటి రోజు ఎక్కడ పేకాట శిబిరం నిర్వహిస్తారో సందేశాలలో వివరిస్తారు. జూదర్ల నుంచి తిరిగి వచ్చే సమాచారం ఆధారంగా మరునాడు రెండు చోట్ల శిబిరాలు నిర్వహించాలా.. నాలుగు చోట్ల శిబిరాలు నిర్వహించాలని నిర్ణయిస్తారు. ఒక్కొక్క బందం జూదర్లకు ఒక్కోచోటకు రావాలని నిర్వాహకులు ముందు రోజే తెలియజేస్తారు. బైక్‌లు, కార్లు ద్వారా వచ్చిన జూదర్లను నిర్వహణ మనుషులు అక్కడి నుంచి శిబిరం స్థావరానికి తీసుకెళ్తారు. శిబిరంలో పేకాట వసతితో పాటు బిర్యానీలు, మద్యం, సిగరెట్లు, మంచినీళ్లు వంటివి అన్నీ ప్రత్యేక ధరలకు విక్రయిస్తారు. మధ్యలో డబ్బులు పోగొట్టుకున్న జూదరులకు తిరిగి పేకాట ఆడడానికి రూ. 10 వడ్డీతో అప్పులు ఇస్తున్నారు. అయితే అప్పులు నోటి మాట మీద ఇవ్వరు. జూదర్ల వద్ద ఉన్న బంగారు ఉంగరాలు, బంగారు గొలుసులను తాకట్టు పెట్టుకుని అప్పులు ఇస్తారు. దాదాపు 20 ఏళ్లగా నియోజకవర్గ నేతల అభయ హస్తంతో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్న ఆ నాయకుడు అవసరాలకు అనుగుణంగా పార్టీలు మారడటం.. వెన్నతోపెట్టిన విద్య. మరో విశేషం ఏమిటంటే ఒకరోజు నిర్వహించిన చోట మరునాడు పేకాట శిబిరం ఉండదు. రోజు రోజుకు శిబిరం మారుస్తారు. శిబిరాల జోలికి రాకుండా ఉండేందుకు పోలీసులకు పెద్ద మొత్తాల్లో ముడుపులు సమర్పి స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పేకాట శిబిరాలపై స్థానిక పోలీసులు కాకుండా ఉనతాధికారులు దాడి చేస్తే తప్పుకోవడానికి ముందస్తు ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. శిబిరాలకు మూడు కిలోమీటర్ల దూరం నుంచి నిర్వాహకుల మనుషులు అంచెలంచెలుగా కాపలా కాస్తుంటారు. పోలీసు జీపు అటుగా వెళ్తే కాపలా మనుషులు నిమిషాల్లో సెల్‌ఫోన్ ద్వారా నిర్వాహకులకు సమాచారం అందిస్తున్నారు. ఈ విధంగా జోరుగా సాగుతున్న చట్ట వ్యతిరేక జూదంపై పోలీస్ ఉన్నతాధికారులైనా దృష్టిసారించి కట్టడి చేయాల్సిన అవసరముంది.

ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

రోడ్డు ఆక్రమిస్తే కఠిన చర్యలు..

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

పాదాచారులు, వాహన చోదకులకు అడ్డంకిగా మారి ట్రాఫిక్ అంతరా యాలకు కారణమవుతోన్న రోడ్డు ఆక్రమణలపై జారిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుంచి సిరి మల్టీప్లెక్స్, అర్చన సినిమా హాలు మార్గంలో ఏసీ కూడలి వరకు అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ కూడళ్లలోని ఐ ల్యాండ్ లను, డివైడర్లను పరిశీలించి, వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి పచ్చదనం పెంచాలని సూచించారు. ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ.లు సంజయ్, చంద్రయ్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, టి.పి.ఓ.ప్రకాష్ ఉన్నారు

రాష్ట్ర స్థాయి టీ -20 క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర స్థాయి టి -20 వెటరన్స్ క్రికెట్ పోటీలను నెల్లూరు నగరంలో నిర్వహిస్తున్నామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పి భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ పర్యవేక్షణలో నెల్లూరులోని బుజబుజ నెల్లూరు సిఐఎ క్రికెట్ మైదానంలో గురువారం సినీయర్ క్రీడాకారులు తాటిపర్తి సునీల్‌కుమార్ స్మారకార్థం రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ వెటరన్ టి -20 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరిగే ఈ పోటీలకు హైదరాబాద్, అనంతపురం, కడప, గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలకు చెందిన సీనియర్ వెటరన్ క్రీడాకారులు హాజరవు తారన్నారు. హాజరయ్యే క్రీడాజట్లకు వసతి, బస సదుపాయాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారన్నారు. పోటీల్లో రంజీ, రాష్ట్ర స్థాయికి ప్రాతినిధ్యం వహించిన ఉత్తమ క్రీడాకారులు కూడా హాజరయ్యారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొలి రోజు ఉదయం జరిగిన మ్యాచ్‌లో గుంటూరు -అనంతపురం జట్లు తలపడగా, తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గూడూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 263 పరుగులు సాధించింది. ఈ జట్టులోని భరత్‌కుమార్ 66 బంతుల్లో 175 పరుగులు, ఆమన్ 52 పరుగులు చేసి జట్టుకు పటిష్టమైన స్కోరును సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 144 పరుగులు మాత్రమే చేయడంతో గుంటూరు జట్టు 119 పరుగుల తేడా విజయం సాధించింది. మధ్యాహ్న జరిగిన రెండో మ్యాచ్‌లో నెల్లూరు - విజయవాడ జట్లు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన నెల్లూరు జట్టు 202 పరుగులు సాధించారు. జట్టులోని రాజా కృష్ణ 120 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన విజయవాడ జట్టు 6 వికెట్లు కోల్పోయి, 17 ఓవర్లలో 167 పరుగులు సాధించింది. అనంతరం వర్షం పడటంతో ఇఎల్ఎస్ పద్ధతిలో నెల్లూరు జట్టు 7 పరుగుల తేడా విజయం సాధించినట్లు ఆంపైర్లు ప్రకటించారు. ఈ మ్యాచ్‌లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పర్యవేక్షించారు.

క్రికెట్ జట్లతో నిర్వాహకులు

సమస్యలు పరిష్కరించండి సారూ..

ప్రజాశక్తి-కొండాపురం :మండలంలోని సాయి పేట పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కోరారు. ఆయన గురువారం హనుమాన్ విగ్రహం రాళ్ల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావ రణంలో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేయడ సంతోషకరమన్నారు గ్రామస్తులందరూ కలిసి ఈ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం గ్రామంలోని ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనకు వినతి పత్రాలు ఇచ్చారు.గ్రామంలో తాగునీటి సమస్య డ్రెయినేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు స్పందించిన ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన కృషి చేస్తానన్నారు. గంట లక్ష్మీనరసింహులు, కుంకుమ మోహన్ రావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎంపికి సమస్యలు వివరిస్తున్న గ్రామస్తులు

'ప్రకాశం' అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎస్‌కె .మీరా షరీఫ్ డాక్టరేట్ సాధించారు. చెన్నై సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుంచి ఆయన పిహెచ్‌డి సాధించినట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం తెలిపారు. సెయింట్ పీటర్స్ త్వరలో జరుపనున్న డిగ్రీ ప్రదానోత్సవం లో(కాన్వోకేషన్) డాక్టరేట్ పట్టా అందజేస్తామని సంస్థ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరునందన శిఖామణి మెయిల్ ద్వారా తెలిపారని షరీఫ్ పేర్కొన్నారు. సంస్థ ఉన్నతాధికారులు డాక్టర్ ఆర్ గుణ శేఖర్, డీన్ ఆర్ అండ్ డి డీన్,డాక్టర్ కె. బాలాజీ, పీ హెచ్ డీ గైడ్,డాక్టర్ ఆర్. రాణి హేమామాలిని, ఐక్యూఎసి డైరెక్టర్ అండ్ ఈఈఈ హెడ్ సహకారానికి షరీఫ్ కతజ్ఞతలు తెలిపారు.కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రవికుమార్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ సహచరులు వి.హరిబాబు, ఎస్.ఎన్ .మీరావలి, ఆరిఫ్, ఏడు కొండలు, ఎస్.రూప లు డాక్టర్ షరీఫ్ ను అభినందించారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో మూడు పేపర్ల ప్రచురణ, రెండు సమావేశాల్లో ఆయన భాగస్వామ్యానికి పిహెచ్‌డి డిగ్రీ ఇచ్చారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ వివరించారు.

డాక్టరేట్ పొందిన మీరా షరీఫ్‌ను అభినందిస్తున్న కంచర్ల రామయ్య

ఎలక్ట్రికల్ లోడర్‌ను ప్రారంభిస్తున్న పోర్టు సిఇఒ జి జె రావు

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పర్యావరణ పరిరక్షణకు కష్ణపట్నం పోర్టు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, అందుకోసమే ఎలక్ట్రికల్ లోడర్లు తీసుకొచ్చినట్లు పోర్టు సిఇఒ జిజే రావు వెల్లడించారు. ఆదాని కష్ణపట్నం పోర్టులో గురువారం సిఇఒ జిజె రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఆదాని కష్ణపట్నం పోర్టు నిరంతరం కషి చేస్తుందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి అదాని కష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్ ప్రా రంభించినట్లు జిజె రావు తెలిపారు. సిఓఓ రాజన్ బాబు, లాజిస్టిక్స్ హెడ్ శ్రీధర్, సేఫ్టీ మేనేజర్ వేణు, టెక్నో కమర్షియల్ హెడ్ రమేష్ బాబు, కోల్ యార్డ్ హెడ్ విజయ్ మజ్జి, ఈహెచ్ హెడ్ వేణుగో పాల్ రెడ్డి, రామకష్ణ, గంగా సతీష్ ఉన్నారు.

వెంకటేశ్వరపురంలో చోరీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నెల్లూరు వెంకటేశ్వరపురంలోని ఓ గహంలో దొంగలు హల్‌చల్ చేశారు. పోలీస్ సైరన్ వినిపించడంతో ఫలాయినం చెందారు. బుధవారం అర్ధరాత్రి వెంకటేశ్వరపురంలో ని శ్రీధర్ అనే వ్యక్తి గహంలో దొంగలు దూరారు. గహ యజమాని తాము ఊరికి వెళ్తున్నామంటూ ముందస్తు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆ ఇంటి పై ప్ర త్యేక దష్టి సారించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణంలో క్లోజ్డ్ సర్క్యూ ట్ (సిసి) కెమెరా ఏర్పాటు చేశారు. అయితే తెలివిమీరిన దొంగలు తమ రూపాలు కనిపించ కుండా మాస్కులు ధరించి జాగ్రత్తపడడమే కాకుండా సి సి కెమెరా యాంగిల్ మార్చేశారు. దొంగలు ఆ ఇంట్లో ప్ర వేశించిన సమాచారం అందుకొన్న పోలీసులు మొబైల్ వాహనంతో సైరన్ మోగిస్తూ చేరుకోవడంతో ఉలిక్కిపడ్డ దొంగలు చేతికి అందిన కొద్ది సొమ్ముతో పారి పోయారు.



చోరీ జరిగింది ఈ ఇంట్లోనే..

వరుస చోరీలతో ఆందోళన

కాగా వెంకటేశ్వరపురంలో చోటుచేసుకొంటున్న వరుస చోరీలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. జనవరి 2వ తేదీ లక్ష్మీ వీధిలో నివాసముంటున్న సుమన్ ఇంట్లో భారీ చోరీ జరిగింది. దొంగలు 25 సవర్ల బంగారు నగలు, రూ. 1.70 లక్షలు నగదు చోరీ చేశారు. 15 రోజుల క్రితం సాయిబాబా వీధిలో కాపురం వుంటున్న సుబ్బారావు గహంలో 30 సవర్ల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి వస్తువులను దొంగలుదోచు కె ళ్లారు.

వినికిడి పరికరాల సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు :స్థానిక పొగతోట ప్రాంతంలో రిథమ్ స్పీచ్ అండ్ హియిరింగ్ సెంటర్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం పెంచలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి అశోక్ స్పీచ్ హియరింగ్ సెంటర్ ను ప్రారంభించారు. పెంచలయ్య మాట్లాడుతూ మొట్టమొదట సారిగా ప్రైవేట్ భాగస్వామ్యంతో పసి పిల్లలకు ఓ ఏ ఈ, బిఈఆర్ఏ పరీక్షలు నిర్వహిచడం అభి నందనీయమన్నారు. అనంతరం ఐఎంఎ జిల్లా మాజీ అధ్యక్షులు అధ్యక్షులు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మాటలు రాని వారికీ, వినికిడి పరీక్షలు, వినికిడి పరికరాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిథమ్ స్పీచ్ కు హియిరింగ్ సెంటర్ యజమాన్యం జి. సురేష్ సైకాలజిస్టు ఆడియాలజిస్టు డాక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

ఫ్యాక్టరీలో ప్రమాదంపై విచారణ చేపట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి -నెల్లూరు

ముత్తుకూరు మండలంలోని కష్ణపట్నం పారిశ్రామిక ప్రాంతంలో పంటపాలెం పామాయిల్ ఫ్యాక్టరీలో 21న అర్ధరాత్రి జరిగిన ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు డిమాండ్ చేసింది. గురువారం ఉదయం ప్రమాద ఘటనను పరిశీలించిన సిఐటియు బందం తర్వాత అక్కడకు వచ్చినటువంటి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర రావు ని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేసింది. అనునిత్యంఈ పారిశ్రామిక ప్రాంతంలో అనేక ప్రమాదాల్లో కార్మికులు తీవ్రంగా గాయ పడటం, చనిపోవడం జరుగుతుం దన్నారు. తాజాగా జరిగిన ప్రమాదానికి కారణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయనను కోరారు. అచ్యు తాపురం ఫార్మసిలో 18 మందికి పైగా మతి చెందడం బాధాకరమన్నారు. పరిశ్ర మల్లో భద్రతా ప్రమాణాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసు కోవాలని కోరారు.సిఐటియు ఇండస్ట్రి యల్ క్లస్టర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం అంకయ్య, గోగుల శ్రీనివాసులు ప్రజాసంఘాల నాయకులు నక్క రాధయ్య, డి ఏడుకొండలు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన పెగడ రమణయ్య, నరసింహారావులకు చెందిన గేదెలు పొలాల్లో మేతకు వెళ్లి విద్యుత్ తీగలు తగిలి మత్యువాత పడ్డాయి. నష్ట పరిహారం కింద రైతులిద్దరికీ విద్యుత్ శాఖ తరపున రూ. 1.55 లక్షలు మంజూరయ్యాయి. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు చేతుల మీదుగా గురువారం రైతులకు నష్టపరిహారం చెక్కులను అధికారులు అందజేశారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ టి.మధుబాబు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

300 మొక్కలు నాటిన గ్రామస్తులు

ప్రజాశక్తి - లింగసముద్రం :నటు డు చిరంజీవి పుట్టిన రోజును లింగస ముద్రం పంచాయతీలోని బలిజపా లెంలో ఘనంగా నిర్వహించారు. గురు వారం గ్రామంలో కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. దేవస్థానం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు మాటూరి శ్రీనివాసులు గ్రామంలోని యువకుల సహకారంతో నగదు సమీ కరించి మొక్కలు నాటించారు. గ్రామంలోని అన్ని రోడ్లకు రెండువైపులా సుమారు 300 మొక్కలను నాటారు. గ్రామస్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాటూరి శ్రీని వాసులు తెలిపారు. అడపా వెంకట రావు,అడపా రమణ య్య ,కొనిదెన శ్రీని వాసులు, బింకం నాగేశ్వరరావు ,ఉమ్మ డిశెట్టి మాల్యాద్రి,బింకం నాగరాజు ఉన్నారు.

లింగసముద్రంలో మొక్కలు నాటుతున్న కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు

గుడ్లూరు : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో చిరంజీవి అభిమానులు గురువారం వేడుకలు నిర్వ హించారు. అనం తరం కేక్ కట్ చేసి ఫల హారాలు పంపిణీ చేశారు. గుడ్లూరు ఉన్నత పాఠశాలలో 8, 9 ,10 తరగతిలో విద్యార్థులకు కిస్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మురహర్శి సుబ్బారావు, ఆలా శివ ,సుంకర కోటేశ్వరరావు, ఆలా కిషోర్ కుమార్, మురహరిశెట్టి సోదరులు కే వెంకయ్య, సన్ శెట్టి గిరిబాబు, కందుకూరు కు చెందిన కూలీల సిద్దయ్య ,రాజేష్, దారం మల్లికార్జున ,మహేంద్ర, తోట మహేంద్ర, రామ్ శెట్టి ఏసు, అఖిల గుంట రం గా, సాయి ,గోచిపోతల విజయ్ కుమార్ మరో 40 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి అవస్థలు

ప్రజాశక్తి-దగదర్తి

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలోని శ్రీరాంపురం పంచాయతీకి చెందిన ఉప్పలపాడులో నాలుగు రోజుల నుంచి తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు నాలుగు రోజుల నుంచి మోటర్ మరమ్మతులకు గురవడంతో అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వేరే గ్రామాల నుంచి ఎడ్ల బండి పై డ్రమ్ములతో నీళ్ల తెచ్చుకుని జీవనం సాగిస్తున్నారు. తాగునీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెబుతున్న అధికారులు మాత్రం పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి మోటర్ మరమ్మతులను చేపట్టి తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇటుక బట్టీలో తనిఖీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

చిన్నపిల్లల చేత పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసు కొంటామని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్ హెచ్చ రించారు. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం పం చాయతీ పరిధిలోని ఇటుక బట్టీలో బాలకార్మికులు పని చేస్తున్నారన్న సమాచారం మేరకు గురువారం డిసిపిఓ సురేష్, అడిషనల్ లేబర్ ఆఫీసర్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సురేష్ మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు బడికి పంపాలని సూచించారు. చిన్నారులను కూలి పనులకు పంపి వారి ఉజ్వల భవి ష్యత్తును నాశనం చేయరాదన్నారు. బాలల పనిచేయి స్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని సురేష్ హెచ్చ రించారు. పులిలివర్తి శోభ నాద్రికి చెందిన ఇటుకల బట్టీలో తనిఖీ చేశారు. హెచ్ టి యు ఏఎస్ ఐ సతీష్, ఐసి డిఎస్ సూపర్వైజర్ సమత, మహిళ కానిస్టేబుల్ సుజాత, అంగన్‌వాడీలు ఉన్నారు.

ఆశ్రమంలో పరిశీలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్‌లోని భారత చిన్నారుల ఆశ్రమం (ఐసిహెచ్)ను కలెక్టర్ ఆదేశాల మేరకు చిల్డ్రన్ వెల్ఫ్ కమిటీ (సిడబ్ల్యూసి) డిసిపిఒ బి. సురేష్, ఎల్.సిపి ఓ మం జుల, సిహెచ్ సమత, బిజికెకె దొర, తదితర అధికారులు గురువారం తనిఖీ చేశారు. వారు ఆశ్ర మంలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన వసతులు పరిశీలించారు. మెనూ గురించి ఆశ్రమంలోని చిన్నారుల ను అడిగి తెలుసుకొన్నారు. ఆశ్రమానికి సంబం ధించిన అన్ని రికార్డులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చే శారు. నిర్వాహకు లు కుందవరం బాబి ఇమ్మానుయేల్, కీర్తన (కీ ర్తి)లకు సి డబ్ల్యూసి అధికారులు ఆశ్రమం నిర్వహణపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

బడేవారిపాలెంలో స్థల వివాదం

సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

గత 50 ఏళ్లకుపైగా వంశ పారంపర్యంగా తనకు సంక్రమించిన స్థలాన్ని తొలగించాలని నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఎ ఆదేశాలతో అధికారులు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బడేవారి పాలెం గ్రామస్తుడు కొల్లూరి లక్ష్మీనరసింహం ఆవేదన వ్యక్తం చేశాడు. స్వగ్రామస్తుడినైన తనపైనే ఎంఎల్ఎ కక్ష సాధింపునకు పాల్పడుతున్నాడని బాధితుడు లక్ష్మీనరస ింహం ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. దీనిపై కందుకూరు ఎంఎల్ఎ స్వగ్రామం వలేట వారిపాలెం మండలం, బడేవారిపాలెంలో చర్చకు దారితీసింది.

సర్వే నెంబర్ 990లో గత 60 ఏళ్లకు పైగా తన అధీనంలో ఉన్న 0.4 సెంట్లు స్థలాన్ని ఇటీవల ఎన్నికైన ఎంఎల్ఎ ఆదేశాలతో అధికారులు తన వద్దకు వచ్చి స్థలంలో ఉన్న ఇల్లు, షెడ్డు వెంటనే ఖాళీ చేయాలని, లేనిపక్షంలో తామే తొలగించాల్సి వస్తుందని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు గ్రామస్తుడు కొల్లూరి లక్ష్మీ నరసింహం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కొల్లూరి లక్ష్మీనరసింహం కుటుంబీకులు పంచాయతీ పరిధిలో ఉన్న ఈ స్థలాన్ని ఆక్రమించుకొని ఉంటున్నారని అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఈ స్థలంలోనే బస్ షెల్టర్ నిర్మించాలని పంచాయతీ అధికారులు, ఎంఎల్ఎ తన తండ్రి పేరుతో స్తూపం నిర్మించ తలపెట్టినట్లు గ్రామస్తులు పలువురు తన దష్టికి తెచ్చినట్లు బాధితుడు లక్ష్మీనరసింహం చెబుతున్నాడు. ఎన్నో సంవత్సరాలగా ఈ స్థలానికి కరెంటు మీటర్ తో పాటు, 444 అసెస్మెంట్ నెంబరుతో పంచాయతీకి పన్ను చెల్లిస్తున్నట్లు బాధితుడు తెలిపాడు. అన్ని ఆధారాలు ఉన్న తన స్థలాన్ని ఎప్పుడైనా ఖాళీ చేస్తారని, తనకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నాడు.

వివాదాస్పదమైన స్థలం ఇదే..

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) BHIMAVARAM

I.P.No.11/2023

Between:
Petitioner :
Chitikina Subramanyam,
S/o.Narasimha Murthy,
D.No.25-9-164, Gandhinagar,
Bhimavaram-534202
West Godavari District, BSCJC.
And
Respondents :
Tarigoppula Surendar & Others
Notices to Respondents 1 to 3,5,7&10
R1: Tarigoppula Surendar, S/o.Komarayya, H.No.20, Plot No.332, Izzathnagar, Kondapur, Hyderabad-500084, Telangana.
R2: Imandi Rudram, S/o.Atchanna, 291, KPHB Phase-7, Kukatpally, Hyderabad-500085, Telangana.
R3: G.C.Sekhara Reddy, S/o.Not Known, 352, KPHB Phase 7, Kukatpally, Hydeabad-500085, Telangana.
R5: Lakkimsetty Rakesh Kumar, S/o.Satyanarayana, Plot No.11, Opp to Aditya Vrishabadri, 4th Cross, Sri Ram Nagar, Block-C, Kondapur, Telangana-500084.
R7: Manchikanti Padmavathi, D/o.Late Venkateswara Rao, Jaddu Vari Street, Razole-533 242, East Godavari Dist., AP.
R10: Pulluru Viswanatha Reddy, S/o.Late Rama Swamy Reddy, H.No.13/215, Gajula Street, Posethota, Old Bus Stand, Venkatagiri-524132, A.P.

పై నెంబరు I.P గ్రంథములో రెస్పాండెంట్స్ 1 to 3,5,7 మరియు 10లకు శ్రీ కోర్టు వారి వుత్తర్వులు ప్రకారం రిజిష్టరు post ద్వారా తమ కోర్టు ద్వారా I.P Notice లు ఎన్నిపర్యాయములు పంపించినప్పటికి నిరాకరించుచున్నారు. సదరు రెస్పాండెంట్స్ 1 to 3,5,7 and 10 లు పై కోర్టు వారి ఎదుట హాజరు నిమిత్తము ది.30-9-2024 సం॥ము తేదీకి వాయిదా అయివున్నది. కావున వాయిదా తేది ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని అడ్వకేటు గారి ద్వారా గాని భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను పరోక్షమున గ్రంథములో తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

A.Nataraj
పిటీషనరు తరుపు అడ్వకేటు
Opp. 1 Town Ps., Bhimavaram.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్లో పద్మ విభూషణ్ చిరంజీవి 69వ జన్మదినదిన వేడుకలను జనసేన మండల అధ్యక్షులు ఒరుగంటి ప్రమీల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినీ ప్రపంచంలో ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించడం యావత్తు తెలుగు జాతికి గర్వకారణం అన్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సింగనపల్లి మాజీ ఎంపీటీసీ చెరుకూరు రంతను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు వసంత రాయుడు,ప్రధాన కార్యదర్శి గంట అంజి షేక్ మస్తాన్ తిరుమల శెట్టి వెంకట్రావు మండల నాయకులు నరసింహ, భూమన వెంకటేష్, నాగార్జున హరికృష్ణ నరేష్ చిన్నా జనసేనమరియు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పట్టణంలోని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.సంతోషంగా వారి అభిమానులు జనసేన పార్టీ నేతలు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాలం నడుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆత్మకూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: పుసల కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ షేక్ ఆరిఫా మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలికలకు పెళ్లీడు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని ముందస్తుగా వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కార్యకర్తలు వారి పరిధిలోని గృహాలను సందర్శిస్తూ ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే అట్టి వారిపై చర్యలు తప్పవన్నారు. ఇలాంటి వివాహాలపై స్థానికులు కూడా సహకరించి సమాచారం అంది ఇవ్వాలన్నారు. అనంతరం గర్భిణులకు మంచి పౌష్టికాహారం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్త షేక్ గజాలా జబీన్, ఎఎన్ఎం జయమ్మ, ఆశ మహబూబ్ జాని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళా పోలీస్ షేక్ ఆరిఫా

స్కూల్ అసిస్టెంట్ల సర్దుబాటు పూర్తి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలోని స్కూల్ అసిస్టెంట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తయినట్లు ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ అప్పసముద్రం -2 ఉదయగిరి -2 గండిపాళెం -2 చొప్పున బిజ్జంపల్లి, వెంగళరావు నగర్ వెంకట్రావుపల్లి పాఠశాలకు ఒక్కొక్కరు చొప్పున సర్దుబాటు జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో విధుల్లో చేరాలని కోరారు. మిగిలిన వారు డివిజన్ స్థాయిలో కౌన్సిలింగ్ హాజరు కావాలన్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలన్నారు.


మాట్లాడుతున్నఎంఇఒ షేక్ మస్తాన్‌వలి

బ్యారేజీ పేరు మార్చడం దారుణం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ప్రజల మన్ననలు పొంది విశేష ఆదరాభిమానాలతో రెండు మార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన కీర్తిశేషులు మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరును సంగం బ్యారేజీకి పెట్టడం సముచితమని ఆ పేరును మార్చాలని కూటమి ప్రభుత్వ నిర్ణయం దారుణమని వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆయన గురువారం మాట్లాడుతూ బ్యారేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయడంలో అప్పట్లో మంత్రిగా గౌతమ్ రెడ్డి విశేష కృషి చేశారన్నారు. చిన్నవయసులోనే మంత్రిగా, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అన్ని రాజకీయ పార్టీల నుంచి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు.అజాత శత్రువుగా గుర్తించబడ్డారని అటువంటి గౌతమ్ రెడ్డి పేరును బ్యారేజీ తొలగించడం మంచి పరిణామం కాదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని హితవు పలికారు.


అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి

గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు కేటాయింపు

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో శుక్రవారం జరిగే ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామ సభల ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ బి. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు నాయక్, షేక్ రహంతుల్లా, పి.రామకృష్ణ, ఈశ్వరమ్మ, వేణు, సురేష్, రవీంద్రనాథ్, పచ్చవ లావణ్య, ఏ శ్రీనివాసులు, టి శ్రీనివాసులు, కె రవీంద్రనాథ్ వివిధ శాఖల మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా కేటాయించినట్లు తెలిపారు. ఈ సమావేశాల ద్వారా గ్రామంలో జరగాల్సిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని 17 పంచాయతీల ప్రజలు గ్రామ ప్రజలు హాజరై తమ గ్రామంలో జరగాల్సిన ఉపాధి పనులను గుర్తించి పనులను చేసుకోవాలన్నారు.

ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలుమండలం, విశ్వనాధరావుపేట పంచాయతీ కి చెందిన పులి అనిత కుమారుడు కీర్తిశేషులు పులి శ్రావ్ జయంతి సందర్భంగా ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి గురువారం భోజనం ప్యాకెట్లు, పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మాట్లాడుతూ పులి అనిత కుటుంబ సభ్యులు ఆదరణ కేంద్రంలోని అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. బోగోలుమండలంలో ఎక్కడైనా శుభ .అశుభ శుభ కార్యక్రమాలలో ఆహార పదార్థాలు మిగిలితే వృధా చేయకుండా మా ఫోన్ నెంబర్ 98856 27377 కు తెలియజేస్తే బి.ఎమ్.ఆర్ యువసేన కార్యకర్తలు అక్కడకు చేరుకొని మిగిలిన ఆహార పదార్థాలను భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ కేంద్రానికి ఆదరణ కేంద్రానికి , రైల్వే స్టేషన్ బస్టాండ్లో ఉన్న అనాథలకు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టెపల్లి సింహాద్రి మాట్లాడుతూ పులి అనిత కుటుంబ సభ్యులకు, సమీఉల్లాకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆదరణ డైరెక్టర్ కట్టెపల్లి సింహాద్రి, భవాని, పులి అనిల్, పులి అజయ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఓ మహిళ మెడలో 20 గ్రాముల బంగారాన్ని అపహరించిన ఇద్దరిని దొంగలను 48 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారు. ఆత్మకూరు డిఎస్పి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో డిఎస్పి కె. వేణుగోపాల్ పట్టుకున్న నిందితులను చూపుతూ వివరాలను వెల్లడించారు. ఎఎస్‌పేట మండలం, రాజవోలుకు చెందిన కలిలే పెంచలమ్మ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ నెల 19వ తేదీ బద్వేల్ నాగేంద్ర, మునిగిసంద్ర రాజశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు మోటర్ సైకిల్ పై గ్రామంలో ఆమె దుకాణం వద్దకు వెళ్లి ఏదో కొనుగోలు చేసే పక్షన ఎవరూ లేరని గమనించి ఆమె మెడలోని బంగారం వస్తువులు లాక్కొని వెళ్లిపోయారు. దీంతో కేసును స్వీకరించిన పోలీసులు గురువారం ఉదయం పొట్టేపాలెం ఆజనేయస్వామి విగ్రహం వద్ద ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారన్నారు. సంగం సర్కిల్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సిఐ కె వేమారెడ్డి, ఎఎస్‌పేట ఎస్ఐ ప్రసాద్ రెడ్డిలతో పాటు ఎఎస్ఐ విజయకుమార్, కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, జీ పవన్ కుమార్, యు.కిషోర్, బి.నాగార్జున, హోంగార్డ్ జిలీల్‌లను డిఎస్పి వేణుగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

మాట్లాడుతున్న డిఎస్పి

హత్యాచారం కేసులోని నిందితులను కఠినంగా శిక్షించాలి

అనంతసాగరంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరులో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో కలకత్తా నగరం మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ దేశం మొత్తం భయపడే విధంగా కలకత్తా నగరం లో మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య జరిగిందన్నారు. దేశంలో మహిళల పై అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్న ప్రభుత్వాలలో చలనం రావడం లేదన్నారు.కలకత్తాలో జరిగిన అత్యాచారం లో కీలకమైన నిందితులను బయటకు రానివ్వకుండా అక్కడి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తుందన్నారు. అసలైన నిందుతులను కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జె వి వి నాయకులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, మీరా మొహిద్దీన్, సునీత, భాగ్యమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రమీల, ధనమ్మ, సబిరా, సుశీలమ్మ, సునీత, లక్ష్మి, షహీద, సింధు, నవీన్, భూమిక, మహబూబ్ జానీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఏవీఎస్ ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ లో డ్యూటీ డాక్టర్ పైన జరిగిన సంఘటనను నిరసిస్తూ, అత్యాచారానికి పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులతో కలిసి గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత రాక్షసుల చేతిలో ప్రాణాలు వదిలిన మోమితా దేబ్నాథ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ కిషోర్ రెడ్డి,ఆంధ్ర విద్యార్థి సంఘం నియోజకవర్గ కన్వీనర్ మాహంత్ రెడ్డిలు మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పశ్చిమబెంగాల్లో జరిగినటువంటి ఘటన సిగ్గుతో తలవంచుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న కూడా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా జూనియర్ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సమాజం భయపడే విధంగా చర్యలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌ను సందర్శించిన అంతర్జాతీయ బృందం

ప్రజాశక్తి-కావలి: అంతర్జాతీయ రెడ్ క్రాస్ ప్రధాన కేంద్రం జెనివా అధికారిణి కాతేరిన మేరీ మార్టిన్ తన బృందంతో గురువారం కావలి రెడ్ క్రాస్‌ను సందర్శించారు. ఆమెతో పాటు ఇంటర్నేషనల్ కమిటీ ఫర్ రెడ్ క్రాస్ భారతదేశ సహకారాధికారి జాన్ జార్జ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమాచారా ధికారిణి రాణి విభూషిత, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ తెనాలి మధుబాబు బృందంలో ఉన్నారు. వారికి కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాకారపు రవిప్రకాష్ లు ఘనంగా స్వాగతం పలికారు. రెడ్ క్రాస్ రక్తకేంద్రం, మరణానం తర సేవలు, యోగా

తదితర విభాగాలను బృందం పరిశీలించారు. కావలి యూత్ రెడ్ క్రాస్ ప్రతినిధులు బీదా లక్ష్మానంద, సౌందర్యదీపిక, కీర్తన, సావిత్రి, శ్రావ్య, ధాత్రి, తేజశ్విని లు కావలి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా ప్రకల్పాలు, కార్యక్రమా లపై దశ్య మాధ్యమ ప్రదర్శన (పవర్ పాయింట్ ప్రెసెంటేషన్) ఇచ్చారు. అనంతరం కేతరిన్ మేరీ మార్టిన్ మాట్లాడుతూ, జెనివా నుండి తాను పలు దేశాలు పర్యటిస్తూ, ఇండియా కు వచ్చానన్నారు. ఆంధ్రప్రదేశ్లో కావలి రెడ్ క్రాస్ కార్యక్రమాలు తనమనస్సును హత్తుకున్నాయన్నారు. కావలి యూత్ రెడ్ క్రాస్‌ను రాష్ట్రానికి, దేశానికీ ఒక నమూనాగా తీర్చిదిద్దు తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో త్వరలో ప్రారంభం కానున్నతల స్సేమియా కేంద్రం ప్రధానదాత రమేష్ రెడ్డి, సంచార జాతుల ప్రజలకు సేవలందిస్తున్న మాజీమున్సిపల్ కౌన్సిలర్ నందనవనం సీతాలక్ష్మి, కావలి రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి లను సత్కరించారు. అనంతరం శివరామ సుబ్బయ్య కాలనీలో కావలి యూత్ రెడ్ క్రాస్ భాద్యులు పివి సాయితేజ, పి సాయికుమార్, బెజవాడ ప్రసన్న కుమార్ లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అంతర్జాతీయ రెడ్ క్రాస్ ప్రతినిధులు పరిశీలించారు.కార్యక్రమంలో పాఠశాల దూరం కావడం వలన నడిచి వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు బాలికలు, ఒక బాలుడికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని సూచన మేరకు నూతన సైకిళ్లను బహూకరిం చారు. కార్యక్రమాలలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్ నాయుడు, పార్వతిశంకర్, రాజశేఖర్, హరినారపరెడ్డి, ప్రసన్నంజ నేయలు, మధుసూదన్ రెడ్డి, బిఎస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ విఆర్‌కు బదిలీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కె. తిరుపతయ్యను సాధారణ బదిలీలో భాగంగా నెల్లూరు విఆర్‌కు బదిలీ చేస్తూ ఎస్పి కార్యాల యం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు ఆయన బదిలీపై విఆర్‌కు వెళ్లారు. ఇక్కడ ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు.

కావలిలో యాడ్ ఆన్ కోర్సులు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి సౌజన్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ లో భాగంగా "యాడ్ -ఆన్ స్కిల్, పిఎల్ సి, సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచ్ వారికి రివిట్ ఆర్కిటెక్చర్ కోర్స్ లను ఈ నెల 28 వ తేదీ నుంచి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల రుద్రకోటలో ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ సుశీల్ కుమార్ ప్రియ గురువారం తెలియ జేశారు.పైన తెలుప బడిన కోర్సులను 45 రోజులలో పూర్తి చేయబడునని ,ఫీజు రూ.1500/- ఉంటుందని, ఐటిఐ, ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు, బిటెక్ చదువు తున్న,లేదా పూర్తి చేసిన, పాలిటెక్నిక్ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అవ కాశాన్ని ఉపయోగి ంచుకోవాలని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగాలకు ఉపకరించు సర్టిఫికెట్ ను స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా ఇవ్వబడునని తెలియ జేశారు.ఈ కోర్సు వలన అ కడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ పెరుగునని తెలిపారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్ఏ

ప్రజాశక్తి-కావలి

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు..తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు మన్నవ రవి చంద్రకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె కు చెందిన తాతా రాజేంద్ర - సునీత దంపతులకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 295 Of 2021
Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.
Vs
Mr.Koneti. Vinay Kumar, And Others ...Opponents
Notice to Opponents 1 To 4
1)Mr.Koneti.VinayKumar,S/o. Tirupathaiah, Aged about 25 Years, Occ:Kapil Agent & Own Houses Rents Income, D.No:2/1/627 Nazeer Thota, Nawabpeta, Nellore, SPSR Nellore Dist.
2) Mr.Koneti. Thirupathaiah S/o. Venkataiah, Aged about 51 Years, Occ:Head Master, SGT at MCPS, JSK Kotta, Nellore. D-No: 2/1/627, NazeerThota, Near Saibaba Tample, Nawabpeta, Nellore, SPSR Nellore Dist
3)Mr.Uppala.Siva Krishna S/o. Prakash,Aged about 28Years, Occ: Junior Asst at Z.P.P.High School, Vasili(Vi),D-NO: GamalLa palem, Varigonda(Vi), Varigonda, Nellore, SPSR Nellore Dist
4)Mrs.Moghol.MasumBeig S/o. Hussain Beig, Aged about 55Years, Occ:Office Sub ordinate, Nellore District Cooparative Office Nellore. D-No:341, Veerareddypalli, Malavya Nagar, Gudur(Md), Nellore, SPSR Nellore Dist, AP
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 295 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO.299 Of 2021
Between:
M/s.Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.
Vs
Mr.Thanniru. Tirupati , And Others ...Opponents
Notice to Opponents 1 To 6
1) Mr.Thanniru.Tirupati S/o. Malakondaiah, Aged about 34years, Occ: Fire Constable, Fire Service Department, Old Bus Stand, Gudur, R/O. D NO: 4-40, Near New Bus Stop, Jaladanki (V) & (Md), SPSR Nellore Dist.
2) Mrs.Perlapati.Latha D/o. Malakondaiah, Aged about 32 Years, Occ: Jr Asst, D.M & H.O, Santhapet, Nellore. R/o D NO 600-49, Police Quarters, Near DKW college, Mulapeta, SPSR Nellore Dist.
3) Mr.Gangala.Mahendra S/o. Sudhakar, Aged about 33 Years, Occ: Fire Man, Fire Station,Naidupet, Nellore. R/O Near Watertank, BC Colony, Muthyalapadu(v), Chillakur(m), SPSR Nellore Dist.524412
4) Mr.Bandaru.Chinna Ankaiah S/o. Ramaiah, Aged about 56 Years, Occ: Driver Operator, Gudur Fire station. R/O Padamati Agartha katta, Rapur, SPSR Nellore Dist.
5) Mr.Jayampu.Vinay S/o.Chenchu Prasad, Aged about 33 Years, Occ: Fire Man Constable, Fire station, Vinjamuru, R/o Patha Bitragunta, Bitragunta(v), Bogolu(m), SPSR Nellore Dist.
6) Mr.Thanniru.Malakondaiah S/o. kondaiah, Aged about 66 Years, Occ: PS Father, R/O D NO 4-40, Near New Bustop, Jaladanki(m), SPSR Nellore Dist.
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 299 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 298 Of 2021
Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.
Vs
Mr.Avula. Prasad, And Others ...Opponents
Notice to Opponents 1 To 4
1) Mr.Avula.Prasad,S/o. Malakondaiah, Aged about 31years Occ: Civil, Contractor, R/O. D.No:4/9/214, Nazeerthota, Nawabpeta Nellore Town, SPSR Nellore Dist
2).Mr.Uppala.Siva Krishna, S/o. Prakash, Aged about 28 Years Occ: Junior Asst, Z.P.P.High School, Atmakur(Md),R/o.D.No:0/423,Gamallapalem, Varigonda, T.P.Gudur(Md), SPSR Nellore Dist.
3).Mr.Koneti.Thirupathaiah,S/o. Venkataiah, Aged about 51 Years, Occ: Head Master, Kishan Nagar, Nellore, R/o. D.No: 2/1/627, Nazeerthota, Sai baba Temple, Nawabpeta, Nellore Town, SPSR Nellore Dist.
4).Mr.Koneti.VinayKumar,S/o. Thirupathaiah, Aged about 25 Years, Occ:Kapil Agent,R/o. D. No:2/1/627, Nazeerthota, Near Sai Temple, Nawabpeta, Nellore Town, SPSR Nellore Dist.
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 298 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO.294 Of 2021
Between:
M/s.Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant
Vs
Mr. Shaik.Mynuddin And Others ...Opponents
Notice to Opponents 1 To 5
1) Mr. Shaik.Mynuddin S/o. Zanulabodin, Aged about 47 Years, Occ:Frans Business. R/0.5/3/11, Masque street, Kovuru, SPSR.Nellore.Dist.
2) Mr.Shaik.Gulam Basha S/o. Ameerjan, Aged about 46 Years, Occ: Fancy & Provisions Shop, Vavveru, Buchireddy palem, Nellore, R/o.Palli palem, Bombay Road, Iskapalem, Buchireddy Palem, SPSR. Nellore.Dist.
3) Mr.Shaik.shakeer, S/o.Masthan saheb, Aged about 38 Years, Occ: Chicken & Mutton Stall, Vavveru, Buchireddy palem, Nellore. R/o. B-12-341, Bombay road, Chalivendra, Buchireddy Palem, PSR.Nellore.Dist.
4) Miss.Maddali.Venkata Suvarna Kumari, D/o.Rama chandra rao, Aged About 43 Years, Occ:Jr. Asst Agriculture Dept, Kavali, R/o D.no:27-3-1574, Cherukuru tota Opp,NTR Nagar, SPSR.Nellore.Dist.
5) Mr.Shaik Allabakshu, S/o.Hussain Saheb, Aged About 45Years, Occ: Medical Professional Clinic, Buchireddy Palem, Nellore(dt), R/o.B-12-368, Santhi Nagar, Bombay Road, Buchireddy Palem, SPSR.Nellore.Dist.
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 294 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO.293 Of 2021
Between:
M/s.Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant
Vs
Mr.Suri.Prasad , And Others ...Opponents
Notice to Opponents 1 To 8
1) Mr.Suri.Prasad S/o. Balaswamy, Aged about 33Years, Occ: Police Conistable-303, Kavali-R-POP.D.No: Indukurpeta,Ka Kaluvamula Kandriga, Gangapatnam, Mudivarthi panchayati, Indukurupeta, S.P.S.R Nellore Dist
2) Mr.Vakati.Lavanya Kumar Raja, S/o. Arlappa, Aged about 50 Years, Occ: Police Constable,Nellore-RPS. D No:9/368, Arava Street,Kapadipalem, Nellore Town, S.P.S.R Nellore Dist
3) Mr.Kancharla.Dasu S/o. Devavaram, Aged about 45Years, Occ: Police Constable, Gudur-RPS. D No:2/224,Peddacherukuru, Allipuram, SPSR Nellore Dist.
4) Mr.Katlapati.Srinivasulu S/o. Polaiah, Aged about 52 Years, Occ: Police Constable, Nellore-RPS. D No:16-11-664, Haranadhapuram, 1st Street, Nellore, S.P.S.R Nellore Dist
5) Mr.Kanikuntla.Anand Deep S/o Harinadh Babu, Aged about 38 Years, Occ:Police Conistable, Bitragunta-RPS. D No:1-15-29A, Kakanivari Street, Old Town, Kavali, SPSR Nellore Dist.
6) Mr.Thiruveedhula. Kartheek, S/o. Rama krishna prasad, Aged about 33 Years, Occ: D.No:296, Gamapalem, Damegunta, Kodavaluru (M),SPSR Nellre Dist.
7) Mrs.Brundhavanam. Krishna Priya, W/o.Krishnama Charyalu, Aged about 39Years, Occ: A.O., D.No : Kapil Chits Kosta Pvt Ltd, 25-11-104, 4th Street,Opp: Nippo Gate, Savitri Nagar, Vedayapalem, SPSR Nellore Dist.
8) Mr.Pasupuleti.Muni Kumar S/o Muni Swamy, Aged about 29 Years, Occ: B.M.,D.No:Kapil Chits Kosta Pvt Ltd, 25-11-104, 4th Street,Opp NippoGate, Savitri Nagar, Vedayapalem,SPSR Nellore Dist.
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 293 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 290 Of 2021
Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.
Vs
Mr.Chandaluru. Mahesh , And Others ...Opponents
Notice to Opponents 1 To 5
1) Mr. Chandaluru. Mahesh S/o. Baskara Rao, Aged about 38Years, Occ: Marketing Officer in Ruchitha Aquea Needs. D No: 28/9/479, Posta Office Street, Venkateswarapuram, Nellore, SPSR Nellore Dist
2) Mr.Kayala.Srinivasulu S/o. Chennaiah, Aged about 50 Years, Occ:Gang Mazdur at R&B, Nellore Division, Nellore. DNo:16-16-754, Yamaladinne, m Rajeev Gandhi Colony, Nellore Town, S.P.S.R Nellore Dist
3) Mr.Katam.Janardhana Reddy S/o. Sesha Reddy, Aged about 59 Years, Occ:SA (Telugu) at Z.P.H. Girls High School, Atmakur.D.No: Tenkayathopu (V), Atmakur (P&M), SPSR Nellore Dist.
4) Mr.Omkaram.Venkata Nageswar S/o. Venkata Subbaiah, Aged about 58Years, Occ: SA(Telugu), Kampasamudram(V), Marripadu(M), Nellore. D No:1-155, BC Colony, Gangulavari Cheruvapalli, Udayagiri(M), S.P.S.R Nellore Dist
5) Mr.Padakandla.Nagaraja Rao S/o. Srihari Rao, Aged about 51 Years, Occ:SGT At Varuni Dandi Gunta, MPPS School. D No:Flot No:201, Lakshmi Krishna Residency, Satyamji Nagar, Navalakulathota, Nellore Town S.P.S.R Nellore Dist
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 290 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.

ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒగా మల్లికార్జున

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు ఎంపిడిఒగా ఉదయగిరి ఎంపిడిఒ కార్యాలయం లో ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జునను ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ గా నియమించారు.ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తోట వెంకటక్రిష్ణ కుమారి ఎలెక్షన్ అనంతరం సాధారణ బదిలో భాగంగా ఆమెను బాపట్ల జిల్లా యద్దనపూడికి ఎంపిడిఒగా వెళ్లారు.

అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి

గండిపాళెం లోని ఆంధ్రప్రదేశ్ రెసిడె న్షియల్ బాలుర పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సి పాల్ జె.పుష్పరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు పి జి టి, గణితం పి జి టి స్టాఫ్ నర్సు సిబ్బంది కావాల్సి వుందని తెలిపారు. 2018 డి ఎస్ సి నియమ నిబంధనలు ప్రకారం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27వ తేది లోపు తమ వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారం, అర్హతలు గల జెరాక్స్ పత్రలను పాఠశాలలో సమర్పించాలని కోరారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారని ప్రిన్సిపాల్ జె. పుష్పరాజ్ తెలిపారు .

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 248 of 2020
Between :
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.
Vs
Mr. Pernamitta Malyadri, And Others ...Opponents
Notice to Opponents 1 To 6
1) Mr.Pernamitta Malyadri, S/o. Kotaiah, Aged about 52years, Occ: APSRTC Conducter, Nellroe-2, Depo, LIC Agent, Nellroe, R/o. D.No: 24-4-236, Santhi Nagar Batvadipalem, Near Chenna kesava Temple, Nellore, SPSR Nellore Dist.
2) Mr.Velluru Subba Rao, S/o. Subbarayulu, Aged about 52 years, Occ: APSPDCL Senior Assistant, Indukurpet, Nellore, R/o. D. No: 23-4-292, Aravinda Nagar, Nellore, SPSR. Nellore. Dist.
3) Mr.Telikepalli Rama Subraamnyam, S/o. Venkata Seshaiah, Aged about 45 Years, Occ: I.T. Assesment, Sripada Concept School, South Mopur Village, Nellore, R/o. D.No: Flot No: G-3, Abheestha Apartments, 4th Street, Nethaji Nagar, Nellore, SPSR Nellore Dist.
4) Mrs.Nuthalapati Neeraja W/o. Induluri Krupanandam, Aged about 44 Years, Occ : S.G.T. M.P.P.School, Sanyapalem (vi), Rapuru,Nellore, R/o. D.No: 25-364, Lakshmipuram,Podalkur Road, Nellore , SPSR. Nellore. Dist.
5) Mr.Anumalasetty Chnadra Mohan, S/o. Narayanasetty, Aged about 41 years, Occ: School Assistant (Phy) Z.P.H. Penuballi , Buchireddy palem, Nellore, R/o. 10-301,Chennuru Road, Sekhareddy Hospital, Buchireddy palem, Nellore, SPSR Nellore. Dist.
6) Mr.SK. Khaja Rasool , S/o. Khadar Basha, Aged about 35 years, Occ: M.P.P. School,SGT Yepilagunta, Marripadu, Nellore, R/o. D.No: B-8/314, Jingilalavari Veedhi, Kasipalem, Buchireddy palem, Nellore, SPSR.Nellore. Dist.
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 248/2020 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date : 30-08-2024 Advocate Nellore.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
DISPUTE NO. 285 Of 2021
Between:
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.
Vs
Mr. SK.Fayaz, And Others ...Opponents
Notice to Opponents 1 To 4
1) Mr. SK.Fayaz S/o. Meerasaheb, Aged about 31 Years, Occ: Collection Incharge, Kapil chits (kosta) pvt ltd, R/O Santhi Nagar, Kothuru, Kovur, SPSR Nellore Dist.
2) Mr.Koppolu. Chittibabu S/o. Venkaiah , Aged about 42 Years, Occ: Watchman, Govt SW Boys Hostel, Buchireddy palem,R/o Old Harijanawada, Pothireddy palem, Nellore, SPSR Nellore Dist.
3) Mr. Mandha.Satyam S/o. Ramanaiah, Aged about 54 Years, Occ: Male Nursing Orderly, R/O Kranthi Nagar, Dargamitta, Nellore, SPSR Nellore Dist.
4) Mr. Pulimi.Sunil Kumar Reddy S/o. Seshu Reddy, Aged about 31 Years, Occ: ACN Cable PVT Ltd, ACT Executive Sales, R/O D.No:11-1-189/13, Santhi Nagar, Kovur(Md), SPSR Nellore Dist.
పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No 285 of 2021 నోటీసు నిమిత్తము తేది 30-08-2024 వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 11-00 గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.
(By order of the Honourable Deputy Registrar)
Date: 30-08-2024 Advocate Nellore.